
# ప్రేమ భ్రమ



## శ్రీగిరిరాజు

ఉదయం ఎనిమిది గంటలయి ఉంటుంది అప్పుడు. సూర్యకిరణాలను తప్పించుకోవాలని శీతల పవనాలు జాజి తీగ మీదుగా మ[illegible]గాలిపే వాన నతో బరువెక్కి కర్టెన్స్‌తో కాసేపు ఆడుకొని కిటికీ గుండా ఆ గదిలోకి పోతున్నవి.

కాఫీ త్రాగుతూ అడిగారు అప్పారావుగారు రామాన్ని.

"రామం! ఆ కోదండరామయ్య పదే - పదే వచ్చి పోతున్నారు గదా" నీ వొకసారి వెళ్ళి చూసి రాకూడదూ(?) ఆ తర్వాతనేగా ఏదైనా...."

రాము పెద్ద చదువులే చదివాడు. క్రిందటి రోజు వచ్చిన వార పత్రిక చదువుకొంటూ తండ్రి మాటకు చిన్నగా నవ్వాడు....

"చూడు నాన్నా! నాకు పెండ్లి చేసుకునే వయస్సు వచ్చిందంటారా?" అన్నాడు.

"వయస్సేకాదు, అవకాశంకూడా వచ్చింది."

"అవకాశం అంటే (?)" పొడిగించాడు రామం తనకు తెలీకుండానే.

"కనీసపు అవసరాలు తీర్చుకొనే పాటి సామర్థ్యం, పెళ్ళిని నూరేళ్ళ మంటగా కాకుండా, పంటగా మలుచుకోగల వ్యక్తిత్వాన్నే అవకాశం అంటాం."

అప్పారావుగారు సరిగానే జవాబు చెప్పాననుకొన్నారు.

రాము పత్రిక మూసి గట్టిగా ఒక్కసారి ఊపిరి పీల్చి సాధ్యమయినంత నెమ్మదిగా అన్నాడు.

"అయితే నా భాగస్వామిని నేను ఎన్నుకోవడం పూర్తిఅయింది నాన్నా"

"ప్రేమించావా?" ఎలాగో అయిపోతూ అడిగారు అప్పారావుగారు.

"తప్పా (?)"

"మన వాళ్ళేనా?"

పత్రిక మీద బొమ్మను చూస్తూ అన్నాడు రామం.

"ప్రేమకు కులం, మతం, రాష్ట్రం దేశం ఇవేమీ ఉండవు నాన్నా!" ఇండియాలో పెండ్లికి ఇవన్నీ కావాలి అని వాడుకు తెలుసు. ప్రేమకుబదులు "వాంఛకు" ఉన్నా "అందానికి" అన్నా అప్పారావుగారు నిజంగా చాలా సంతోషించే వారు.

"ప్రేమ ఉందంటావా రామూ?" ఇటువంటి ప్రశ్నయువకులకు ఎంత చొప్పుంటు ప్రశ్నలా కనిపిస్తుందో తెలిస్తే గాహూ అప్పారావుగారు కొడుకొని అడిగేవారు కారు. రాము ఇదికూడా తెలీదా అన్నట్లు చూసి ఉత్ప్రేక్ష.

"ఈ ప్రపంచాన్ని నడిపేది ప్రేమ. ఆ ప్రేమ లేకపోతే మనుష్యులు ఏనాడో మెషిన్లు అయిపోయేవారు నాన్నా?" అన్నాడు రాము.

అప్పారావుగారు ఇంటితో సంభాషణ ఆపినట్లయితే వాతావరణం ప్రశాంతిగా ఉండేది. ఆయన ఉండబట్టలేక అడిగేరు.

"అంతటి విశాలమైన ప్రేమను ఏ ఒక్కరికో అంకితం చెయ్యటం ఏం తెలివి రామం?"

రాము కోపంగా చూసాడు, కిటికీ దగ్గరగా వెళ్తూ అన్నాడు.

"మనువు మనసు ఒకేచోట ఉండాలని ఆశించటం తెలివి తక్కువతనం

అవుతుందని మినోటనే వింటున్నాను"

"అయితే ఆ అమ్మాయి అంటే మనసు పడ్డావన్నమాట!"

రాము తండ్రికి ఎక్కడో చిక్కాడన్నది లీలగా బోధపడింది. తను సౌమ్యను ప్రేమించాడో లేదో తెలియదుగానీ సౌమ్యంటే వాళ్ళ మరిచే యిష్టం.

"ఎవరమ్మాయి?" అప్పారావుగారు ఆచోకీ అడిగారు.

"ప్లీడర్ రంగనాధంగారి అమ్మాయి. సౌమ్య."

తేలిగ్గా ఊపిరి పీల్చారు అప్పారావుగారు. ఏది ఎలా జరిగినా పరిస్థితులు. స్థితిగతులు తారుమారు అయ్యే ప్రమాదం తప్పింది.

"ఏం చదువుతోంది?"

"సెకెండ్ బి. ఎ" జవాబిచ్చాడు. రాము.

"బహుశా వాళ్ళకు కూడా నీవు క్లాస్ తీసుకొంటావనుకొంటాను."

"ఊ...." ముభావంగా అన్నాడు రాము.

రామం తల్లి రావడంతో అప్పారావుగారు పేపరులోకి, రామం పత్రికలోకి కళ్ళు దూర్చారు. తల్లి వెళ్ళిపోయిన తరువాత రామం తండ్రి మొహంలోకి చూసాడు. వారిద్దరు తండ్రికొడుకులు అయినప్పటికి భావాల సరళిల్లో ఆంతరంగిక స్నేహితులు. తను చినిగిన బనియన్ వేసుకొన్నా కొడుకు టెర్రిలిన్ షర్ట్ వేసుకోవాలన్న వాత్సల్యం ప్రతి తండ్రికి ఉంటుంది. కాని తను ఏం తెలుసుకోవాలని తన వయస్సంతా వ్యర్థం చేసుకొన్నాడో అదే రామం చెయ్యబోతుంటే వారించటం తండ్రిగా తన బాధ్యత అనుకొన్నారు అప్పారావుగారు. ఆయనకు సంభాషణ ఎలా మొదలు పెట్టాలో బోధపడలేదు.

"రామం? నీ హృదయం సంగతి నీకు తెలుసా? నీ వేలాంటి వాడవో నీ వెరుగుదువా?" అన్నారు,

ఎంతో క్లిష్టమైన ప్రశ్న అనిపించింది రామానికి. తను ఎలాంటివాడు? ఏమో. చెప్పలేడు. "నన్ను గురించి నీ అభిప్రాయమేమిటి?" అని తన కొలీగ్ ఒకసారి తన్ను అడిగినట్లు గుర్తు. తనను గురించి తను తెలుసుకోవడమే అన్నిటికన్న జటిలమైన సమస్యలా అనిపించింది రామానికి ఆ నిముషాన. ఎలాగో అన్నాడు చివరికి

"మీ రెరుగుదురుగా!" అని

"చూడూ! ఈ రోజే కోదండరామయ్యగారికి కబురు పంపుతాను మరో సంబంధం చూసుకోమని. కానీ అంతకు ముందు నీ అజ్ఞానాన్ని తెలుసుకోవడం ఎంతైనా అవసరం అనిపిస్తోంది నాకు."

కుమారుడ్ని మందలించటం బాధగానే ఉంది ఆయనకు. కానీ ఈ పరిస్థితి రావడానికి కారణం రామం అజ్ఞానం, అయినప్పటికి, దాన్ని దూరం

చేయాల్సిన బాధ్యత తనదే అను కొన్నారు ఆయన. రామం వెంకీల జట్టు అతని మనసు లాగానే బిరుసెక్కింది. తండ్రి మొహంలోకి చూస్తూ అన్నాడు.

"విజ్ఞానాన్ని దేనితో కొలుస్తారు నాన్నా!"

"అనుభవాలతో"

"మరి అనుభవాలు ఎలా వస్తాయి?" లాజికల్‌గ అడిగాడు రామం.

"అనుభవిస్తే"

"నన్ను అనుభవించనీయండి!"

చటుక్కున అక్కడనుంచి లేచి పోబోయిన రామంని తండ్రి చూపులు చౌకాకు పట్టుకొని నిలిపివేసినట్లు అతన్ని కదలనీయ లేదు.

"అన్నీ అనుభవించి నా నిర్ణయానికే నిపు వప్పుకుంటా ఒక నాటికి వస్తావ్.... ఎలా .... నీ అనుభవాలన్నీ పాత చింతకాయ పచ్చడిలా కావడం నాకే యిష్టం లేదు" అన్నారు అప్పారావుగారు.

"ఏమిటి?" రెట్టించాడు.

"నేను సౌమ్యను చేసుకొని సుఖపడటం మీకు యిష్టం లేదన్నమాట!"

"అదేంకాదు....కాని....సౌమ్యను చేసుకోందే సుఖపడను. అనే నీ బలహీనతను ఆమె మీద ప్రేమకు అంటగట్టకు!"

"ఏం?"

"నిజం చెప్పనా రామం?"

"చెప్పండి"

అప్పారావుగారు ఒక నిముషం రెష్ట్ తీసుకొన్నారు.

"నీ వసలు సౌమ్యను ప్రేమించటం లేదు. కోరుకొంటున్నావ్!"

ఇలాంటి మాటలు మాట్లాడుకోవటం ఇద్దరికీ చిరాగ్గానే ఉంది. కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న రాము వాదనలో ఎవరిలోను తీసిపోడు.

"ఏం? ప్రేమించిన వాళ్ళను కోరుకోవడం తప్పా?" అన్నాడు.

పెద్దగా నవ్వారు అప్పారావుగారు.

"వాంఛించిన తరువాతనే ప్రేమించాం అనుకోవడం జరుగుతుంది." మాట్లాడేది అప్పారావుగారు కాదు. ఆయన అనుభవాలు.

"చూడు నాన్నా రామం! నీ సుఖమేమేం కోరేది. నీవు ఆరు నెలలు సుఖపడి అరవై సంవత్సరాలు కష్టపడటం మా అభిమతం ఎన్నటికీ కాదు. కాని ఒకటి మాత్రం సత్యం. భార్య భర్తల మధ్య ఉండే అనురాగం నీ వనుకొనే ఆరు నెలల్లోగాని, ఆరు నిమిషాల్లో గాని సాధ్యపడదు."

"అంటే మీ ఉద్దేశ్యంలో ప్రేమ అనేదే లేదా?"

జీవితంలో ఎంతో పోగొట్టుకొన్నవారు అన్నట్లు అడిగాడు రామం కాని ఈ సంగతి అప్పారావుగారికి నిజానికి ఎంతో పోగొట్టుకొన్న తరువాతగాని తెలియలేదు.

అప్పారావుగారి కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ప్రేమ కథలు వ్రాసే మోడరన్ రచయిత(త్రి)లు వాటిని తెరపై కెక్కించే సినిమా ప్రొడ్యూసర్లు ఎప్పుడైనా నాక్కనిపిస్తే కాళ్ళు విరగ్గొట్టడదా మన్న కోపం వస్తుంది ఎందుకో తెలుసా రామం! వాళ్ళు చేస్తున్న ద్రోహం మనకు! మరి ఏ రాజకీయ పార్టీ చెయ్యటం లేదు."

అవేశంవల్ల ఆయన కండ్లు కొంచెం లావెక్కి ఎఱ్ఱబడ్డాయి.

"....పక్షులు ఆకాశంలో ఈదుతున్నాయి. చేపలు నీళ్ళల్లో ఎగురుతున్నాయి. అని చమత్కారంగా వ్రాసే ఈ రచయితలు, కవులు జీవితంలో అతిసహజమైన స్పందనకు ప్రేమ అనే నెక్లెస్ పెట్టి మనల్నందర్నీ దగాచేసారు. అరువు తెచ్చుకొన్న ఆ భావాలతో అనుభవాలను వెక్కిరించగల్గటం వాళ్ళ ధనాకాంక్ష, కీర్తి దాహమే కారణమంటాను."

ఆయన ఇంకా మాట్లాడబోయారు. రామం తల్లి రావడంతో ఆగిపోయారు.

"లేవండి! అబ్బాయి కాలేజీ వేళయింది."

భోజనానికి లేచారు తండ్రి కొడుకులు.

* * *

రాము బాగా నీరసించి పోయినట్లు కనిపించాడు పదిహేను రోజుల తరువాత అప్పారావుగార్కి. ఆయనకు కుమారుడి బాధేమిటో బోధపడకుండా లేదు. అప్పారావుగారు ఆలోచనలో పడ్డారు కళ్ళు మూసుకొని.

తన తండ్రి ఎంత మంచి వారు అయినా తన ప్రేమ విషయంలో మాత్రం అక్బరులాగా మారిపోయారని రామం అనుకొంటూ ఉండేవాడు. తను తలచుకొంటే సౌమ్యను పెళ్ళిచేసుకోవడం ఏమంత కష్టమైన పనికాదు. కాని తండ్రి ఎందుకింత పట్టుదలగా ఉన్నారు? ప్రేమమీద నాన్న నమ్మకాన్ని ఎవరు బలితీసుకొన్నారు? ప్రేమ ఉండొచ్చు .... లేకపోవచ్చు సౌమ్యంటే తనకెంతో యిష్టం.... ఆ కళ్ళు. ఆ పెదవులు, ఆ జడ, ఆ నవ్వు ఒహ్....ఒకటేమిటి సౌమ్య శీరంటేనే తన కంత యిష్టం. "సెక్స్ ఈజ్ నాట్ ఎవ్విరిథింగ్" అనే పద్ధతిలో నాన్న మాట్లాడుతున్నారు.... నిజమే కాదన్నదెవరు? అలా అని వాంఛకు స్థానమే లేదా జీవితంలో?

రాము దాదాపు పిచ్చెక్కి పోయాడీ విషయంలో.

ఒకరోజు రంగనాధంగారు. ఆయన భార్య రాజ్యలక్ష్మిగారు వచ్చారు....ఉన్న కొద్ది సేపట్లో రంగనాధంగారు సౌమ్య పెళ్ళి విషయం తప్ప మిగతా విషయాలు మాట్లాడలేదు. రాజ్యలక్ష్మిగారు మాత్రం ఆ సంభాషణలో పాల్గొకుండా మౌనంగా వింటూ కూర్చున్నారు.

"ఏదో పిల్లలు వొకరినొకరు

ప్రేమించుకొన్నారు. పెళ్ళి చేసేద్దా మనే నాకుంది. ఏమంటావ్ అప్పా రావ్?" విషయాన్ని కదిలించారు రంగనాథంగారు.

"చూడు రంగనాధం! వాళ్ళిద్దరు ప్రేమించుకొన్నారు గనక పెళ్ళి చేసేద్దాం అని అనొద్దు. ఎందుకంటే పెళ్ళి చేసుకొని ప్రేమను కొరుక్కు తిని పదిరోజులకల్లా ఏమీ లేకుండా చేస్తారు ఆధునికులు.... అసలీ ప్రేమ కౌగలించుకొని కాలం గడపటానికి పనికొస్తుంది తప్ప మరే విధంగాను ఉపయోగకరమైంది కాదయ్యా!"

రంగనాథంగారు, అప్పారావు గారు మంచి స్నేహితులు. వారిద్దరు ఎంత క్లిష్టమైన అర్థాన్ని అయినా యిష్టమైన రీతిలో వాడుకొంటారు.

"ఏమైనా ఆడపెండ్లివారం ... అడగాలిగా?" అన్నారు నవ్వుతూ రంగనాథంగారు.

"హ...హ...హ... నన్నడిగే దేమిటి? ఇంకా కొన్నాళ్ళు పోతే మా వాడే మిమ్మల్ని అడిగేవాడు పిల్లనివ్వండి అని."....


హాలు దద్దరిల్లేటట్లు నవ్వారు రంగనాథంగారు... రాజ్యలక్ష్మిగారు, రామం తల్లి వాళ్ళకు కాఫీ కలుపుతూ అక్కడ నిలబడి ఉన్నారు. ఇదంతా కిటికిలోనుండి వింటూ ఆశ్చర్య పోవటం రామం వంతయింది.

• • •

మాఘ మాసంలో లగ్నాలు పెట్టు కున్నారు.... ఉన్నంతలో పెళ్ళి ఆడంబరంగానే జరిగిపోయింది. సౌమ్యను తన బిడ్డలాగానే చూసు కొన్నారు అప్పారావుగారు, రామం తల్లి. సౌమ్య ఎంతో అదృష్టవంతు రాలని రంగనాథంగారు రాజ్యలక్ష్మి గారు ఎప్పుడూ ఇలాగు పొగడ్తలతో అంటుండేవారు.

శ్రావణమాసంలో ఏదో చదివిం పులకోసం సాంప్రదాయంగా సతీ సమేతంగా వచ్చారు అప్పారావుగారు రంగనాథంగారింటికి....రామం ఇంటి వద్దే ఉన్నాడు. ఈ సారి కోడలికి ఏదో లాకెట్ మెళ్ళో పెట్టారు అత్తగారు ....

సాయంకాలం పూట సామాన్యంగా ప్రశాంతంగా ఉంటుంది ఎక్కడైనా.... రంగనాథంగారు, అప్పారావుగార్లు సరదాగా కబుర్లు చెప్పుకొంటున్నారు. అత్తగారు క్రొత్త కోడలి వింత నటలు చూస్తూ వంటింట్లో ఉండి పోయింది. రాజ్యలక్ష్మిగారు కాఫీ తీసుకొచ్చి రంగనాథం ప్రక్కన నిలబడ్డారు. కాఫీ త్రాగి వక్క పొడి అందుకొన్నారు.... ఇంతలో ఎవరో స్నేహితుడు వస్తే, ఇప్పుడే వస్తానని చెప్పి రంగనాథంగారు బయటకు వెళ్ళి పోయారు. రాజ్యలక్ష్మిగారు వెనక్కి తిరిగి పిట్టగోడ కానుకొని ఎటో చూస్తుండి పోయారు. రాజ్యంతో మనసారా మాట్లాడి పాతిక సంవత్సరాలు




అయినా కూడా అప్పారావుగారికి ఆ స్మృతి మాత్రం ఇంకా పాతబడ లేదు. ఆయన మనసు తన మెదడు బోల్ట్ పీకి తలుపులు తెరుచుకొని పాతికేళ్ళ వెనక్కి వెళ్ళిపోయింది.

• • •

అప్పారావు, రాజ్యం బి.ఎస్.సి. చదివే రోజుల్లో క్లాస్‌మేట్సు. ఫ్రెండ్స్ దగ్గర గలగల మాట్లాడే అప్పారావ్ లేడీస్ దగ్గర మూగవాడికి మల్లె ఎప్పుడు శ్రోతగానో, ప్రేక్షకుడుగానో ఉండి పోయేవాడు. ఎవరూ పరిచయం చెయ్యనవసరం లేకుండానే రాజ్యం అప్పారావు అప్పుడప్పుడు హలో అంటే హలో అనుకొంటూ ఉండేవారు, ఎందుకంటే వాళ్ళిద్దరు ఒకే వీధినుంచి రోజూ వస్తూ పోతుంటారు. క్లాస్‌లో ఏవైనా జోక్ విన్పిస్తే వాళ్ళిద్దరి కళ్ళు అయాచితంగా కలుసుకొని తళుక్కున మెరిసేవి. రాజ్యలక్ష్మి అందం పిచ్చెక్కించేవి. కాదు మత్తెక్కించేది. అప్పుడు మాత్రమే అప్పారావుకు వొళ్ళు వేడెక్కేది, ఆ మాట కొస్తే రాజ్యంను చూసినప్పుడల్లా చాలా మంది కాగిపోయారు.

అ రోజు అనుకోకుండా వర్షం వచ్చింది. కాలేజీ నుండి ఇంటికి రావడానికి రిక్షాలు కనిపించలేదు. వర్షం వచ్చినా రాకపోయినా రాజ్యం రోజూ తప్పనిసరిగా రిక్షాలోనే వెళ్తోంది దానికోసం ప్రత్యేకంగా తనకో రిక్షా మాట్లాడి పెట్టుకొంది. రాజ్యం రిక్షా

ఎక్కడుంటే అక్కడ అక్కడ మంటూ చూసాడు అప్పారావ్.... ఆమె తో కలిసి ఈ వానలో దగ్గరగా కూర్చొని వెళ్తే ఎంత వెచ్చగా ఉంటుందో?.... రిక్షా కదిలింది. అప్పారావు నీరుగారి పోయాడు. ఉన్నట్టుండి వెనక్కి తిరిగి రాజ్యం అప్పారావును చేత్తో పిలిచింది. అటువైపే చూస్తున్న అప్పారావ్ బురద అని లేకుండా పుస్తకాలు నెత్తిన పెట్టుకొని రిక్షా దగ్గరకు పరుగెత్తాడు. నెత్తిన పుస్తకాలు అమాంతం లాక్కొని తన వొళ్ళో పెట్టుకొంటూ అంది.

"మీరు నడిచిరండి!"

తెల్లబోయాడు అప్పారావ్.... తొణకకుండా అన్నాడు.

"మరి పుస్తకాలో?"

"అవి నాతోటే వస్తాయి. సాయంత్రం వర్షం తగ్గాక మా ఇంటికి వచ్చి తీసికెళ్ళండి" అంది రాజ్యం. ఆమె చాలా అల్లరి పిల్లలా అని పించింది ఆనిముషాన అప్పారావ్‌కి. అప్పారావ్ తన పుస్తకాలవైపు చూసాడు....తన పుస్తకాలక్రింద.... అమె పుస్తకాలు (పెట్టింది)....అప్పా రావ్ కళ్లు ఈర్ష్యతో మండిపోయినవి ఒక్కక్షణం....

"పుస్తకాలకేం ఫరవాలేదు....మీరు వర్షంలో తడుస్తున్నారు...." అంది తిరిగి అదే చిలిపి స్వరంతో.

అప్పారావ్‌కు గొంతువరకు కోపం వచ్చింది తనను రిక్షాలోకి పిలవలేదని. రిక్షా కదిలింది అతని మీద దయ లేకుండా భూమి మీద అచ్చు వేసు కొంటూ, అప్పటికే బాగా తడిసి పోయిన ఫ్రెండ్స్ దగ్గరకు వచ్చి చొక్కా విప్పి పిండుకొన్నాడు.... అందరు కిల, కిల, కిచ-కిచ నవ్వు నవ్వుకొంటూ పుస్తకాలు గుండెలమీద పెట్టుకొని మాట్లాడు కొంటున్నారు. వరండాలోని చెప్పులమట్టి శుభ్రంగా కడుక్కొని నీళ్ళు పోసుకొంటున్న ట్టుంది. ఆదో కిష్కింధ .... వాళ్ళో వానరులు. పాపంశమించుగాక!!

ఆ మరునాడు సాయంకాలం సీటుగా ముస్తాబై వెళ్ళాడు అప్పా రావ్....ఇంట్లో రాజ్యం వాళ్ళ అమ్మ గారికి పరిచయం చేసింది....రాజ్యం కాఫీపట్టుకొచ్చింది. చప్పరించాడు అప్పారావ్.

"ఎవరు చేసారీ కాఫీ?" నవ్వుతూ సరదాగా అన్నాడు ఏదో మాట్లాడాలి గనుక.

"బావుంటే నేను. బాగోలేకపోతే అమ్మ....ఏం....ఎలావుంది?

రాజ్యం పెదవులు బిగబెట్టుకొంది. అప్పారావ్ ఇరకాటంలో పడ్డాడు.

"అహా. ఏం లేదు. ఈకాఫీ అచ్చు నేను చేసుకొన్న కాఫీలాగే ఉంది. అందుకని...." అన్నాడు ఇంకేం మాట్లాడాలో తెలీక.

రాజ్యం వాళ్ళఅమ్మ నవ్వి ప్రక్క

గదిలోంచి హాల్లోకి వెళ్ళిపోయింది. వాళ్ళిద్దరే అక్కడ మిగిలారు. రాజ్యం అప్పారావ్ కళ్ళల్లోకి నిశితంగా చూసింది. అప్పారావ్ మొహం ఆదోలా అయిపోయి కొంచెంగా వణికింది. రాజ్యం కళ్ళు మరల్చుకోలేదు. ఆ సంగతి అప్పారావుకు మళ్ళీ తను చూసినప్పుడు తెలిసింది. ఇతరుల చూపుల్లోని అర్థాలు తెలుసుకోవాలంటే ముందు తన భావాలకు తన నేత్రాలు ఎలా రంగులుమారి వెదల్పవుతాయో తెలుసుకోవాలి ఎవరైనా. వాళ్ళిద్దరి నయనాలు నిముషంలో సగంసేపు ఏవో సందేశాలు చెప్పుకొని కలివిడిగా ఆడుకొన్నవి. ఆమె ఎట్టిగా నవ్వి చూపులు విడదీసుకొని కాలి బొటనవేలువైపు సారించింది. అప్పారావ్ రాజ్యం పెదవులవైపు చూసాడు. ఎండాకాలపు ఆరంజ్ అధరాలు నన్ను త్రాగి నీ దప్పిక తీర్చుకోమంటున్నట్లున్నాయి. తను రాజ్యాన్ని ప్రేమించానను కొన్నాడు ఆ నిముషాన అప్పారావ్. అతనికి మధురమైన మైకం కమ్మింది.

బి. యస్. సి. రెండేండ్లు వాళ్ళిద్దరికి గడిచిపోలేదు. ఒకరినొకరు కలుసుకోని రోజుగానీ, తలచుకోని క్షణంగానీ లేదు. అసలు వాళ్ళిద్దరు మాట్లాడుకోని విషయమే ఉండదు. పరీక్షలు అయిపోయినవి.

"సెకండ్ షో సినిమాకుపోదామా?" అన్నాడు ఒకరోజు అప్పారావ్.

"అమ్మో! ఎంత ధైర్యం మీకు? అమ్మ తంతుంది బాబు"! అంది

---

* మహిళామండలి సభ్యులందరికీ సెక్రటరీగారు విందు చేసారు. ఒకళ్ళకొకళ్ళు పోటీలు పడ్డట్టు విలువైన చీరలూ, వెలలేని నగలతో వచ్చారు. అందులో ఒకామె పెట్టుకొచ్చిన రవ్వలనెక్లెసు అందర్నీ ఆకర్షించింది. తన ఆధిక్యత అందరికీ చూపించాలనే ఆశతో ఆమె దాన్ని మెళ్ళోంచి తీసింది అది ఒకరి చేతుల్లోంచి ఇంకోరి చేతుల్లోకి ఇలా అందరి దగ్గరకీ తిరిగింది. కాని ఆమె దగ్గరకు తిరిగి రాలా. ఎవరూ మాదగ్గరలేదంటే మాదగ్గరలేదన్నారు. అందరూ మర్యాదస్తులే, చివరికి సెక్రటరీగారికో ఉపాయం తట్టింది. "ఇదిగో ఈ వెండి పళ్ళెం ఈ టేబుల్ మీద పెడుతున్నా. ఒక నిమిషంసేపు లైట్లన్నీ తీసేస్తా. ఈ లోపల ఆ నెక్లెసు తీసినవారు అందులో పెట్టెయ్యండి" అంది.
ఆ నిమిషం అయినాక లైట్లు వేస్తే ఆ వెండి పళ్ళెంకూడా అక్కడలేదు.

రాకపోతే నేను తంటాను అందామను కొని అప్పారావ్

"మీ అమ్మగారు ఏరి ?" అన్నాడు.

"గుడికి వెళ్ళింది"

మరి నీ వెళ్ళలేదేం ?

"మీరొస్తారని." మరోసారి కళ్ళ ప్రయోగం చేసింది. ఇబ్బందిగా కదిలాడు అప్పారావ్.

పరీక్షాఫలితాలు తెలిసాయి. రాజ్యానికి గ్రూప్‌పోయింది. అప్పారావ్ సెకెండ్ క్లాస్‌లో పాస్‌అయ్యాడు. రాజ్యంలాంటి తెలివైన అమ్మాయి తప్పటం అప్పారావుకు ఆశ్చర్యంకలిగించినా రాజ్యంకేం పట్టనట్లు మామూలుగానే ఉంది. జూన్ మాసం రానే వచ్చింది. అన్నింటికీ అప్లికేషన్‌లు పెడుతున్నాడు అప్పారావు. పెద్దచదువులు చదవాలని తన తండ్రికి అతనొక్కడే సంతానం. అందువల్ల అతని భవిష్యత్‌ను ఆటంక పరిచేలోటుపాట్లు వాళ్ళింట్లోలేవు.

ఒకరోజు అప్పారావు రాజ్యం ఇంటికి బయలుదేరాడు. వాళ్ళ అమ్మగారు ఎక్కడో వంటింట్లో ఉన్నట్లుంది. మెల్లగా మేడమెట్లెక్కి గదిలోకి తొంగిచూసాడు అప్పారావు. ఏదో నవల చదువుకొంటున్న రాజ్యం చటుక్కున అన్నిటాసి నవ్వుతూ కళ్ళతో రమ్మని చేత్తో కుర్చీ చూపించింది. కుర్చీలో కూలబడ్డాడు అప్పారావు.

"రాజ్యం !"

ఏమిటన్నట్లు చూసింది. ఆమెకింకా నవలమైకం వదలనట్లు ఉంది.

---

మామిడి తోపుల పెదకాపు బంగార్రాజుగారు వెంకట్రాజుగారిమీద కేసు పెట్టాడు. మర్నాడు లాయరుగారితో

"ఓ బుట్ట మాంచి ఇమాంపసందులు పంపిద్దామేటండి జడ్జీ గారికి" అన్నాడు.

"బాబ్బాబు ! ఆ పని మాత్రం చేయకండి. ఆయన అసలే అనుమానం మనిషి. అది లంచం అనుకొని మీ కేసు మంచేస్తాడు."

మర్నాటి ఉదయం లాయరు దగ్గరికెళ్ళిన బంగార్రాజుగారు "రాత్రే జడ్జీ గారింటికి బుట్ట పంపించేసానండి" అన్నాడు

"కొంపదీశావయ్యా ! ఇంక నీ కేసు గంగలో కలిసినట్టే" అన్నాడు లాయరుగారు.

"నేనేం వెర్రోణ్ణేటండీ ! ఎంకట్రాజుగారి పేరుతో పంపించేసానండి."

"నేను యమ్. యస్ సి. చదవటానికి ధార్వార్ వెళ్తున్నాను."

"ఎన్నేళ్ళు ?" అడిగింది రాజ్యం.

"రెండేండ్లు !"

ఆమె ఇంకేం మాట్లాడకుండా టేబుల్ మీద ఫ్లాస్కో తెరచి రెండు కప్పుల్లో కాఫీపోసి ఒకటి అతనికిచ్చి రెండోది తను తీసుకోబోయింది. రాజ్యం చేతులను మెల్లగా స్పృశించి. మృదువుగా నొక్కాడు అప్పారావు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. పెదవులు తడిచేసుకొంది. కప్పులు ఖాళీ చేసి యిద్దరు కళ్ళల్లో మధువులు నింపుకొన్నారు.

'మీ అమ్మగారు ఉన్నారా ?" అడిగాడు.

"క్రింద ఏదో పనిమీద ఉన్నట్లుంది పిలవమంటారా ."

వద్దన్నట్లు తలూపి.

"ఇటురా !" అన్నాడు అప్పారావ్

"ఏమిటి" అంటు దగ్గరగా వచ్చింది.

అతని వెన్నెముక వీణలాగ అదిరింది. ఆమె పెదవులు, బుగ్గలు, కండ్లు చెవులు మెడ సిగ్గుతో ఎర్రబడి బాగా కందిపోయినవి అతను చేసిన పనికి. అప్పారావ్ చప్పరించాడు సీరియస్‌గా.

"రెండేండ్ల వరకు ఇలాగే ఉంటావా ?" అన్నాడు కాసేపాగి.

"తెలీదు" అంది కళ్ళు క్రిందకు దించి. ఎందుకంటే అవి సిగ్గుతో బాధతో ఎర్రబడి ఉన్నవి కాబట్టి.

"నేను వెళ్తోంటే నీకు బాధగా ఉంది కదూ ?"

"ఉహూ . లేదు చాలా సంతోషంగా ఉంది." తిక్కగా చూసింది రాజ్యం అప్పారావ్ వైపు.

అప్పారావ్ ఏం మాట్లాడలేదు. అతనికి కోపం వచ్చింది.

"మీ రెప్పుడు వెళ్తారు' అంది రాజ్యం.

.

"మరి ."

"ఏమిటి ?" తలెత్తి అడిగాడు అప్పారావ్.


రాజ్యం కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. అతను మాట్లాడలేదు.

"నేను రెండురోజులలో వెళ్తున్నాను" అన్నాడు చివరికి.

రాజ్యం ఎవరో తరుముకువస్తున్నట్లు లోపలికి వెళ్ళింది. మొహం కడుక్కొని పౌడరు అద్దుకొన్నాకూడా తిరిగివచ్చిన ఆమె కళ్ళల్లో ఆ ఎర్ర జీర పోలేదు. ఆమె చేతిలో గులాబి డిజైన్ వేసిన తెల్లటి చేతి రుమాలు ఉంది.

"ఇదిగో నా ప్రెజెంటేషన్ !" చేయి చాపి నవ్వటానికి వ్యర్థ ప్రయత్నం చేసింది.

అతని చెయ్యి కించిత్ మాత్రం వణికింది. పెదవులు ఎండి ఆరిపోయి. ఒక గుటక తెలియకుండానే వేసాడు. కంఠం అస్పష్టంగా రుద్దమయింది.




"నేనేం ఇవ్వగలను? ... నేనేం చెయ్యగలను!

సాలోచనగా కళ్ళు పెడల్పు చేయబోయిన రాజ్యం కంట్లోంచి అప్పటి కప్పుడు ఊరిన ఒక వేడి కన్నీటి బొట్టు టప్పున ఉండలేక క్రిందకు రాలింది. విచలితమైన మనస్సుతో తొట్రుపడే చేతి వ్రేళ్ళతో రాజ్యం ఇచ్చిన కర్చీఫ్‌తో మొదటి సారిగా తడిసిన ఆమె చెంపల మీద వొత్తాడు. ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా రాజ్యం అతని చేతిని గట్టిగా అక్కడే అదిమి పట్టుకుని అప్పారావ్ కళ్ళల్లోకి తన కళ్ళు పెట్టి తన హృదయం అంతా బట్టబయలు చేసింది. చిత్రకారుడు మనోజ్ఞమైన ఒక మనోహర దృశ్యాన్ని మనస్సులో ముద్రించుకోవాలని కళ్ళు వెడల్పుచేసి చూసినట్లు త[illegible]ాల ప్రేమకు. యుగయుగాల విరహానికి సరిపడా ఒక్కసారి రాజ్యం పక్కున నవ్వింది. ఆ ఆత్మార్పణను ఎక్కువ సేపు భరించలేని అప్పారావ్ గట్టిగా రాజ్యంను తనలో ఇముడ్చుకున్నాడు.

అప్పారావ్‌కు ధార్వార్ వెళ్ళిన ఏడాది దాకా ఇంటికి రావటానికి వీలుకలుగలేదు. జ్యేష్ఠ మాసంలో తన పెళ్ళి రాజ్యలక్ష్మితో జరగబోతున్నట్లు "నీవు తప్పకుండా రావలసింది" అని తన చిన్ననాటి స్నేహితుడు రంగనాథం వ్రాసిన ఉత్తరం చదివి చేష్ట

ఖం...యి ఉల్లం కట్టిన ...యిలా అయిపోయాడు.

కళ్ళు మూసుకొని ఈ లోకాన్ని మరచిపోయిన అప్పారావుగారు రాజ్యలక్ష్మిగారిమెట్టెల చప్పుడుతో అయిష్టంగానే కళ్ళు తెరిచారు. ఆవిడ మరోకప్పు కాఫీ అందించారు. అది అచ్చు ఆరోజు మొదటిసారిగా వాళ్ళయింట్లో త్రాగిన కాఫీలాగే ఉంది. అప్పారావుగారు, రాజ్యలక్ష్మిగారలతోపాటు మసకచీకటి కూడా చోటు చేసుకొంది అక్కడ. మనిషికి ఆలోచన యిచ్చింది బహుశ వర్తమానాన్ని మింగటానికేమో? లైట్ వేసి చీకటి ఊపిరి తీసారు రాజ్యలక్ష్మిగారు. అప్పారావుగారు మెల్లగా నవ్వుకొన్నారు. ఈ అబద్దపు ప్రపంచ వెలుగులో సత్యాన్ని చూడటం చేతగాకనే గౌతమ బుద్ధుడు ఎందరెందరో మహర్షులు కళ్ళు మూసుకొని ఏళ్ళ తరబడి ఆలోచించారు వాళ్ళు తా వెలుగులో మూసుకొని చీకట్లో కళ్ళు తెరిచారు. ఆశ్చర్యమేమిటంటే వాళ్ళు చీకట్లో మాత్రమే సత్యాన్ని చూడగలిగారు.

"రాజ్యం!"

"ఊఁ"

"...న్నావా?"

ఆమె నవ్వింది.

"నేను నీకు అన్నయ్యనయినాను కదూ!

రాజ్య వెలుతురులో ఉంది. అబద్ధాన్ని నిజంచేస్తూ మౌనంగా ఉండి ...యుంది. ... గోడను రకరకాలుగా గిరుతున్నవి.... బహుశా ఆ గోడలో గతాన్ని గెలుకుతున్నదేమో?

"పాతిక సంవత్సరాల క్రిందట మనం కలుసుకొన్న చివరి రోజు ఇంకా నీకు జ్ఞాపకం ఉందా రాజ్యం?"

రాజ్యలక్ష్మిగారు కొద్దిగా చలించినట్లు, ఆవిడ బుగ్గల క్రింద లీలగా పడిన ముడత లైట్ వెలుగులో చూడగల్గారు. ముసలితనం వయసుకేగానీ మనసుకు లేదన్నట్లు వారి వైపు చూస్తూ అన్నారు రాజ్యలక్ష్మిగారు.

"మరచిపోతే ప్రేమను పోగొట్టుకొన్నదాన్నవుతానేమో?"

అప్పారావుగారు ఆగలేకపోయారు.

అంత విలువైంది ప్రేమ?

వాళ్ళ హృదయాలను పాతికేళ్ళ నుండి రాపిడిలేని కారణంగా దురదగా ఉంది, ఇబ్బందిగా కదిలారు రాజ్యలక్ష్మిగారు.

"నిరాశకున్న ఆర్ద్రత ఆశకుందా?

అప్పారావుగారికి అర్థం చేసుకొనటానికి కనీసం అరనిముషాలుపట్టింది, ఆయన మౌనాన్ని భరించలేకో, లేక ఆలస్యాన్ని సహించలేకో తిరిగి ఆవిడే నోరు తెరిచారు.

"రామం సౌమ్యల వివాహాన్ని మీరు మనస్ఫూర్తిగానే అంగీకరించారా?" అప్పారావుగారు కళ్ళు మూసుకొని చీకట్లోకి పోయారు.

"వాళ్ళు మనలాగా ప్రేమ జీవులు కావటం నా కిష్టంలేక పోయింది. రాజ్యం!"

"అంటే?"

చూడు రాజ్యం! నీకు అనుభవం లోకి రానిదేంకాదు అర్థంగాకుండా పోవడానికి. పచ్చినిజాన్ని ఒప్పుకోం టానికి భయపడి నీవు చెప్పే నిరాశ మీద ఆధ్రిత ప్రలోభంతో సత్యాన్ని మరుగుపరచి అసత్యాన్ని గౌరవిం చటం నాకు చేతగాని పని ."



రాజ్యం నోరుతెరచి స్థాణువులా స్తంభం ఆనుకొని నిలబడిపోయింది. అప్పారావుగారు ఆవేశపడినప్పుడల్లా కొంచెం ఆయాసపడతారు . ఆయన కళ్ళు మూసుకొని మాట్లాడ సాగారు.

"ప్రేమ అనేది ఒక వ్యసనం. ఆ వ్యసనం అలవాటుగా మారిపోయిం తరువాత అది ఇచ్చినంత నిషా, మత్తు మరే మగువ మధువు ఇవ్వలేవు. అందుకనే ప్రేమించకుం డానే ఆధునిక ప్రేమికులు ప్రేమించా మనుకొని మధువును గ్రోలి, సిగిరెట్లు తాగి కృత్రిమ నిషాను ఆపాదించుకొని ఆ బురదలో ఇరుక్కొని బయట పడ లేని ఆబలహీనపు అలవాటుకు బానిసై, తన బలహీనతను ప్రేమించి ఆ వ్యక్తి మీద గల ప్రేమకు అంటగట్టి విరహ గీతాలు పాడుతారు....ఇహ .... స్త్రీ ల విషయం తీసుకొంటే భారత దేశంలో స్త్రీ ప్రేమించటానికి పుట్టలేదు. వాళ్ళ జీవితమంతా ప్రేమించబడటమే దీనికి కారణం కావొచ్చు. బహుశః చాలా మంది ఒక్కమ్మాయిని ప్రేమించి ఆమె ఏ ఒక్కరిని ప్రేమించకుండా చేసిన పురుషుల బలహీనత, సంఘం చుప్పాతి తనమే వాళ్ళ హృదయాల్లో ప్రేమలేకుండా చేసినవి ..."

అప్పారావుగారు కళ్ళు తెరచి రాజ్యలక్ష్మిగారి వైపు ఒకసారి పరికా యించి చూసారు. ఆవిడ కళ్ళప్ప గించి చూస్తూ ఉంది ... ఆయన మళ్ళీ కళ్ళు మూసుకొన్నారు

"రాజ్యం! యిష్టమైన వ్యక్తిని పొందకపోతే, పొందలేకపోతే మిగి లేది ప్రేమ. పొందితే మిగిలేది అనురాగం. ఈ రెండిటిమధ్య కామం అటూ - ఇటూ దోలికలా ఊగుతూ

ఉంటుంది. ప్రేయసీ ప్రియుల మధ్య, భార్యా భర్తల మధ్య ఈ వాసన తాలూకు అనుభూతి తప్పనిసరిగా ఉంటుంది. ఎటొచ్చీ ప్రేమ జీవులు ఈ అనుభూతిని కళ్ళల్లోను కలల్లోను అనుభవించి ప్రేమ .... ప్రేమ అని నీరసపు పాటలు పాడి పెండ్లితో ఆగిపోతారు. ఈ ప్రేమకున్న గొప్పతనం ఒక్కటే ఒక్కటి. అదేమిటంటే అది ఉన్నమనిషి మరేపని చేయలేడు ప్రేమించటం మినహాయించి. అందుకే కాలేజీల్లో ప్రేమ, ఆఫీసులో ప్రేమ, రోడ్డుమీద ప్రేమ, రైలు పెట్టెలో ప్రేమ. కూరగాయల మార్కెటులో ప్రేమ, గుళ్ళో ప్రేమ, గోదావరి పుష్కరాల్లో ప్రేమ, ప్రేమ.... ప్రేమ ప్రేమ....ఎక్కడ చూసినా ప్రేమ.

**రచయితలకు మనవి**

"జ్యోతి"కి రచనలు పంపేవారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితే రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి.

వెన్నెముకలేని ఏ కుఱ్ఱవెధవను కదిలించినా "లవ్ ఈజ్ ఎటర్నల్" అంటాడు. రాజ్యం! ఇంతకుముందే నీకు చెప్పానుగా నా నిర్ణయం; సౌమ్యా రాములు అలా ప్రేమ జీవులై భ్రమ జీవితం గడపటం నా కిష్టం లేదని."

అప్పారావుగారు చెప్పదలచుకొన్నది ఇంకేమీ లేదన్నట్లు ఒక్కసారి రాజ్యంవైపు చూసి చుట్ట వెలిగించి గట్టిగా ఒక్కసారి పీల్చి పొగను గాలిలోకి వదిలారు. రాజ్యలక్ష్మిగారు తను నమ్మిన సిద్ధాంతాల ప్రాణాలు ప్రియుడి చేతులలో కదిలిపోతుంటే సహించలేకపోయారు.

"అంటే మీ ఉద్దేశ్యంలో ప్రేమంటే?"

"అదో మానసిక భ్రమ!"

అప్పటికే చాలా సేపటినుంచి వారు అక్కడ ఉన్నారు. లేచారు. అప్పారావుగారు రాజ్యలక్ష్మిగారివైపు అపేక్షగా చూస్తూ .... అదే సమయాన రాజ్యలక్ష్మిగారు ఆయన కళ్ళల్లోకి సరిగ్గా పాతిక సంవత్సరాల క్రిందట కడపటి రోజున చూసినట్లు ఆలోలా చూసి ఫక్కుమని నవ్వారు.

కొందరికి భ్రమే జీవితం .... మరి కొందరికి జీవితమే భ్రమ.